# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

OFFICIAL REPORT

మంగళవారం, ఫిబ్రవరి 14, 2012

13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- I నంబరు -- 1

శక సంవత్సరం – 1933, మాఘం –25

## TUESDAY, THE 14th FEBRUARY, 2012

**13 L.A. IX SESSION, VOL— I No. - 1**

**25 - Magh, 1933 - S.E.**

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**

**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీ ఎస్. రామ నరసింహం |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ బి.ప్రభాకర్ రావు |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

( 13వ శాసన సభ )

(9వ సమావేశం : మొదటి రోజు)

మంగళవారం, ఫిబ్రవరి 14, 2012

సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

2. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

3. సభా సమక్షంలో పెట్టబడిన పత్రము

4. ప్రకటన

5. గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం

6. ప్రకటన

గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సవరణల గురించి

------------

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## మంగళవారం, ఫిబ్రవరి 14వ తేదీ , 2012

....

ఉ. 9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR.SPEAKER: I am in receipt of there Adjournment Motions.

The First Adjournment Motion given notice of by Sri Thummala Nageswara Rao Garu and others regarding the liquor syndicate issue and the Report of the ACB is disallowed.

The Second Adjournment Motion given notice of by Sri Etala Rajender Garu and others and Sri E. Lakshmi Narayana garu regarding the need to adopt a Resolution for formation of separate Telangana State is disallowed.

The Third and Final Adjournment Motion given notice of by Sri. G. Mallesh Garu and others and Sri Julakanti Ranga Reddy Garu regarding the ongoing strike of Junior Doctors and the steps taken to resolve the same is disallowed.

All the Adjournment Motions are dis-allowed.

(ఈ దశలో తెలుగుదేశం మరియు తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీలకు చెందిన సభ్యులు తమ తమ స్థానాలను విడిచి ముందుకు వచ్చి స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టారు. తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు జై తెలంగాణా... జై జై తెలంగాణా అంటూ పేపర్ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు కొనసాగిస్తుండగా, తెలుగుదేశం పార్టీ సభ్యులు 'మద్యం మంత్రులను తొలగించాలి' అంటూ నినాదాలు చేస్తూ 'మద్యం మామూళ్లపై ఏసీబీ నివేదికలు బయటపెట్టాలి' 'మద్యం మంత్రులే సిండి 'కేటు గాళ్లు' అని వ్రాసి వున్న పేపర్ ప్లకార్డులను సభలో ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

(ఇదే సందర్భంలో బిజెపి పార్టీ సభ్యులు 'తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకై పార్లమెంటులో బిల్లు పెట్టాలి శాసన సభలో తీర్మానం చేయాలి' అని వ్రాసివున్న పేపర్ ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ స్థానాల వద్ద నిలబడ్డారు.)

మిస్టర్ స్పీకర్ః దయచేసి గౌరవ సభ్యులు సహకరించాలి. ఇది మొట్టమొదటి రోజు....

(తిరిగి తెలుగుదేశం పార్టీ సభ్యులు 'మద్యం సిండికేటు మంత్రులను తొలగించాలి' అంటూ పదే పదే నినాదాలు చేయసాగారు)

దయచేసి సహకరించండి.

(తిరిగి తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు 'జై తెలంగాణా..' అంటూ నినాదాలు కొనసాగిస్తుండగా, తెలుగుదేశం పార్టీ సభ్యులు 'మద్యం సిండికేటు మంత్రులను తొలగించాలి' అంటూ నినాదాలు చేయసాగడంతో సభకు అంతరాయం కొనసాగింది)

ఈ అవకాశాన్ని మీరందరూ ఉపయోగించుకోండి. 40 రోజులు మనం చర్చలు చేసుకోవచ్చు కదా. ఆ అంశంపైన మీరు చర్చించండి. దయచేసి సహకరించండి. చర్చల్లో పాల్గొనండి. ఈ అంశాలపైన మీరు చర్చల్లో మాట్లాడండి. Please take your seats. Pl. Co-operate. మీరు చర్చల్లో పాల్గొనవచ్చు కదా. చర్చల్లో మీరు పాల్గొని ఈ అంశాలపైన మాట్లాడండి. Please take your seats.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ మరియు తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం కొనసాగింది.)

సభ సజావుగా జరగాలి దయచేసి మీరందరూ సహకరించండి. ఈ అంశాలపైన మీరు చర్చల్లో పాల్గొనండి. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మీరు కూడా పాల్గొని చెప్పండి. I request the Members to please co-operate. Please go back to your seats. We can discuss the issues.

(INTERRUPTIONS)

The House is adjourned for Half-an-Hour.

(The House then adjourned at 09.06 AM)

ఉ. 9.40

(సభ తిరిగి ఉ. గం. 9.44 లకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(సభ ప్రారంభమైన వెంటనే తెలుగుదేశం మరియు తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీలకు చెందిన సభ్యులు స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టి నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ ః దయచేసి సహకరించండి. Please co-operate. This is the first day. Let us take up the business. మొదటి రోజు సభ సజావుగా జరిగే విధంగా ప్రయత్నం చేద్దాం. Please co-operate.

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు ' మద్యం మామూళ్ల పై ఏసీబీ నివేదికలు బయటపెట్టాలి ' , మద్యం మంత్రులే సిండి ' కేటు గాళ్లు ' అని వ్రాసి ఉన్న పేపర్ ప్లకార్డులను సభలో ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

ఈ అంశాల పైన గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే సందర్భంలో మీరు తప్పకుండా మాట్లాడొచ్చు. డిస్కషన్ టేకప్ చేద్దాం. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే సందర్భంలో మీరు తప్పకుండా ఈ అంశాల పైన చర్చించండి.

(అంతరాయం)

Please Co-operate .. చర్చల్లో పాల్గొని మీరు తప్పకుండా ఈ అంశాల పైన మాట్లాడండి.

(భారతీయ జనతా పార్టీకి చెందిన సభ్యులు ' పార్టీలన్నీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి ' మరియు ' తెలంగాణ విద్యార్థుల పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి ' అనే పేపర్ ప్లకార్డులను వారి స్థానాల్లో నిలబడి ప్రదర్శిస్తూ నినాదాలు చేయసాగారు)

చర్చల్లో పాల్గొని ఈ అంశాల పైన మీరు మాట్లాడండి. You can discuss this issue in the debate. డిబేట్‌లో పాల్గొనండి.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు ' మద్యం సిండికేటు మంత్రులను తొలగించాలి ' అంటూ నినాదాలు చేయసాగారు)

అవునండీ.. ఈ అంశాలన్నీ మీరు లేవనెత్తండి. చర్చల్లో పాల్గొని మీరు అప్పీల్ చేయండి. Please co-operate. సభను నడుపుకుందాం దయచేసి సహకరించండి.

(ఈ దశలో తెలంగాణ తీర్మానాన్ని వెంటనే... ప్రవేశ పెట్టాలి.. అంటూ తెలంగాణా రాష్ట్ర సమితికి చెందిన సభ్యులు నినాదాలు చేయసాగారు)

సభ్యులందరూ కూడా క్వశ్చన్ అవర్ గురించి కోరుతున్నారు.

(ఈ సందర్భంలో తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు 'జై తెలంగాణా.. జై జై తెలంగాణా' అంటూ నినాదాలు కొనసాగిస్తుండగా, తెలుగుదేశం పార్టీ సభ్యులు 'మద్యం సిండికేటు మంత్రులు రాజీనామా చేయాలి' అంటూ నినాదాలు చేయసాగడంతో సభలో అంతరాయం కొనసాగింది)

Please co-operate. మీకు అవకాశం ఉంది. మీరు చర్చల్లో పాల్గొనండి.

(అంతరాయం)

అవునండీ.. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో అన్ని అంశాల గురించి మీరు విస్తృతంగా చర్చించండి.

(అంతరాయం)

సభా సమయాన్ని వృధా చేసుకోకండి. దయచేసి సహకరించండి. Please co-operate.

(అంతరాయం)

Yes.. I request the members please co-operate. please co-operate.

(తిరిగి తెలుగుదేశం పార్టీ సభ్యులు ' మద్యం సిండికేటు మంత్రులను తొలగించాలి ' అంటూ నినాదాలు చేయడం వలన సభలో తీవ్ర అంతరాయం కొనసాగింది.)

The House is adjourned for 15 minutes.

(Then the House adjourned at 9.49 a.m.)

ఉ.10.10

(The House Re-assembled at 10.12 A.M. with the Hon'ble Speaker in the Chair)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(Some of the Members belonging to TDP and TRS rushed to the podium with placards)

(కొందరు టి.డి.పి సభ్యులు ''పేదల రక్తం తాగి 5 వేల కోట్లు దోచుకున్న దోషులను బయట పెట్టాలి'' అని రాసి ఉన్న ప్లకార్డులను పట్టుకుని పోడియం దగ్గరికి వచ్చారు)

(కొందరు టి.డి.పి సభ్యులు "మద్యం మామూళ్లపై ఎసిబి నివేదికలు బయట పెట్టాలి" "మద్యం మంత్రులను తొలగించాలి", "బెల్ట్ షాపులను ఎత్తివేయాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని స్పీకర్ పోడియం వద్ద నిలబడి నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: All the questions are postponed. All the papers are deemed to have been laid on the table of the House.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు

1. A copy of the Andhra Pradesh Value Added Tax (Amendment) Ordinance, 2012 (A.P. Ordinance No.3 of 2012), as required under Cause 2(a) of article 213 of the Constitution of India.

2. A copy of the Andhra Pradesh Promotion of Social Audit and Prevention of Corrupt Practices Ordinance, 2012 A.P. Ordinance No. 1 2012), as required under Clause 2(a) of article 213 of the Constitution of India.

3. A copy of the Andhra Pradesh Co-operative Societies (Amendment) Ordinance, 2012 (A.P. Ordinance No.2 of 2012), as required under Clause 2(a) of article 213 of the Constitution of India.

## సభా సమక్షంలో పెట్టబడిన పత్రము

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 13th February, 2012.

## ప్రకటన

"I am to announce to the House that on 13th February, 2012, the Governor was pleased to address the Members of this House and a true copy of the Address has been laid on the Table of the House".

Now, Sri Gandra Venkata Ramana Reddy, Government Chief Whip will move the Motion on Governor's Address".

## గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మాన ప్రతిపాదన

**(ప్రతిపాదించబడినది)**

SRI GANDRA VENKATA RAMANA REDDY: Sir, I beg to move:

"That the Members of XIII Andhra Pradesh Legislative Assembly assembled in this Ninth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Legislative Assembly on 13.02.2012".

MR.SPEAKER: Motion moved.

I request Mr. Rajesh Kumar to second the Motion on Governor's Address.

శ్రీ ఎం.రాజేష్ కుమార్ (చింతలపూడి): అధ్యక్షా, గవర్నర్ గారు ఉభయ సభలనుద్దేశించి చేసిన ప్రసంగం మీద, గండ్ర వెంకట రమణారెడ్డి గారు ఇచ్చిన తీర్మానాన్ని నేను పూర్తిగా బలపరుస్తున్నాను.

(కొందరు టి.ఆర్.ఎస్ సభ్యులు "పార్లమెంటులో తెలంగాణ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలి", "తెలంగాణ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను చేతబూని నినాదాలు చేయసాగారు)

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి (భూపాలపల్లి) : అధ్యక్షా, రాష్ట్ర గవర్నర్ గారు నిన్న ఉభయ సభలనుద్దేశించి చేసిన ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాష్ట్ర శాసన సభలో ఆనవాయితీగా సమగ్రంగా చర్చ జరగాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ తరపున మాట్లాడే అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారికి మరియు గౌరవ స్పీకర్ గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రాష్ట్రాన్ని దీర్ఘకాలికంగా ఒక విజన్‌తో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నిన్న ఉభయ సభలనుద్దేశించి రాష్ట్ర గవర్నర్ శ్రీ నరసింహన్ గారు చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తు రాబోయే రోజులలో ఉజ్వలంగా ఉంటుందని చెప్పడానికి ఏ మాత్రం అనుమానం లేదని తెలియజేశారు. ముఖ్యంగా రాష్ట్ర

రైతాంగం, యువతరం అదే విధంగా ఈ రాష్ట్ర ప్రజల అభివృద్ధికి దోహదపడే విధంగా గవర్నర్ గారి ప్రసంగం ఉందని చెప్పడానికి నేను ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాను.

(కొందరు టి.డి.పి సభ్యులు "మద్యం మంత్రులను వెంటనే తొలగించాలి" అని నినాదాలు చేయసాగారు )

MR.SPEAKER: Please co-operate. We will be setting a very long trend. We have lot of time. మీరు దయచేసి అవకాశాన్ని ఉపయోగించుకొని చర్చల్లో పాల్గొనండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే నినాదాల కొనసాగింపు)

Please co-operate. మీరు చర్చల్లో పాల్గొని ఈ అంశంపైన మాట్లాడండి. I request the Floor Leaders to please co-operate. Please call back your Members. Please call back your Members. సభ సజావుగా జరగనివ్వండి. మీరు చర్చల్లో పాల్గొనడానికి నేను అవకాశం ఇస్తాను. Please call back your Members. Please co-operate.

(REPEATED INTERRUPTIONS FROM TDP MEMBERS)

I request the Floor leaders to please co-operate. Please call back your Members. Please co-operate.

## ప్రకటన

## గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సవరణల గురించి

"I am to announce to the House that Amendments to the Motion of Thanks to the Address by His Excellency, the Governor will be received by the Secretary to State Legislature upto 2.00 P.M. on 15th February, 2012. Any Amendment to His Excellency's Address may be given to the Secretary, State Legislature after 2-00 p.m.".

(INTERRUPTIONS FROM TDP MEMBERS)

Please co-operate. Let us go on to the business of the House. This is not proper. Please co-operate.

The House is adjourned to meet again at 9.00 a.m. on Wednesday.

(**The House then adjourned at 10.20 a.m. to meet again at 9.00 a.m. on Wednesday, the 15th February, 2012).**